క్లుప్తంగా

దరఖాస్తుల ఆహ్వానం

ఇచ్చోడ: మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ మహిళా డిగ్రీ కళాశాలలో అతిథి అధ్యాపక పోస్టులకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ప్రభుజ్యోతి తెలిపారు. కామర్స్‌లో 1 పోస్టు ఖాళీగా ఉందన్నారు. మహిళ అభ్యర్థులు ఈనెల 28లోపు కళాశాలలో దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

ఉద్యమకారులకు పింఛన్ ఇవ్వాలి

నేరడిగొండ: ఉద్యమకారులకు పింఛన్ ఇవ్వాలని తెలంగాణ ఉద్యమకారుడు, మండల జేఏసీ ఉపాధ్యక్షుడు షేక్ బాబా డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. సీఎం కేసీఆర్ పింఛన్ ఇస్తానని హామీ ఇచ్చి విస్మరించారని ఆరోపించారు. చేశారు. రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు ఓటు వేసేది లేదని స్పష్టం చేశారు.

పూలాజీబాబా ధ్యాన మందిర వార్షికోత్సవం

ఇచ్చోడ: మండలంలోని ముఖరా(బి)లో గురువారం పూలాజీబాబా ధ్యాన మందిర వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పూలాజీ బాబా సంస్థాన్ అధ్యక్షుడు కేశవ్ ఇంగ్లె మాట్లాడుతూ.. ప్రతిఒక్కరూ నిత్యజీవితంలో కొంత సమయాన్ని ఆధ్యాత్మికతకు కేటాయించాలన్నారు. ఆధ్యాత్మికంతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ అడవ్ మారుతి, కమిటీ అధ్యక్షుడు ప్రకాశ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

అనిల్‌జాదవ్ ప్రత్యేక పూజలు

నేరడిగొండ: మండలంలోని ఈస్పూర్ గ్రామంలో ఖండేసింగ్ ఆలయం, కల్లూరు సాయిబాబా ఆలయంలో బోథ్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి అనిల్ జాదవ్ గురువారం ప్రత్యేక పూజలు చేశారు. గులాబ్‌సింగ్ మహరాజ్ (చంద్రపూర్) వారి ఆశీర్వాదాలు తీసుకున్నారు. ఆయన వెంట ఇచ్చోడ ఎంపీపీ నిమ్మల ప్రీతంరెడ్డి, పీఏసీఎస్ మాజీ చైర్మన్ సాబ్లే నానక్‌సింగ్, డీసీసీబీ బ్యాంక్ మాజీ డైరెక్టర్ జాదవ్ గణేష్, దేవేందర్ రెడ్డి, గ్రామస్తులు ఉన్నారు.

జిల్లాస్థాయి పోటీలకు విద్యార్థుల ఎంపిక

ఇచ్చోడ: మండల కేంద్రంలోని ఆశ్రమ బాలికల పాఠశాలకు చెందిన తులిసి, శకుంతల విద్యార్థినులు జిల్లాస్థాయి అండర్–14 కబడ్డీ పోటీలకు ఎంపికయ్యారు. ఆశ్రమ పాఠశాలలో నిర్వహించిన పోటీలో అత్యంత ప్రతిభ కనబర్చడంతో ఇద్దరు విద్యార్థులు జిల్లాస్థాయికి ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కాత్లె ఉత్తం దాస్ గురువారం తెలిపారు. కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్ గోపాల్, విశ్వనాథ్, విద్యార్థినులు పాల్గొన్నారు.

ఆధార్‌కార్డు తెచ్చుకోవాలి

ఆదిలాబాద్‌టౌన్: రిమ్స్ ఆస్పత్రికి వచ్చే రోగులు తమ వెంట ఆధార్ కార్డు తెచ్చుకోవాలని రిమ్స్ డైరెక్టర్ జైసింగ్ రాథోడ్ అన్నారు. రిమ్స్‌లోని వివిధ విభాగాల్లో మెరుగైన వైద్య చికిత్సలు అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వైద్య చికిత్సలు అందించేందుకు ఆధార్ కార్డు తప్పనిసరి అని, ఇందుకోసం ప్రజలు సహకరించాలన్నారు.

గెలుపే లక్ష్యం

ఉట్నూర్‌రూరల్: రానున్న ఎన్నికలో గెలుపే లక్ష్యంగా ముందుకెళ్తున్నామని ఖానాపూర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జాన్సన్‌నాయక్ అన్నారు. గురువారం జెడ్పీ చైర్మన్ రాథోడ్ జనార్దన్‌ను మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ దండె విఠల్, ఉట్నూర్ ఎంపీపీ జైవంత్‌రావు, సలీమొద్దీన్, కందుకూరి రమేశ్, రషీద్, దావుల రమేశ్, మర్సుకోల తిరుపతి, రాజేశ్ పాల్గొన్నారు.

గాంధీ చిత్రాన్ని వీక్షించిన విద్యార్థులు

ఆదిలాబాద్‌టౌన్: జిల్లాలో గాంధీచిత్రాన్ని 6,631 మంది వీక్షించారని జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈనెల 16 నుంచి 24 వరకు ఆదిలాబాద్ పట్టణంలోని మహేశ్వరి, నటరాజ్ డీలక్స్ సినిమా థియేటర్లలో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు ఈ చిత్రాన్ని ఉచితంగా ప్రదర్శించడం జరుగుతుందన్నారు. జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ విద్యార్థులు ఈ చిత్రాన్ని తిలకించారని, వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వసతులు కల్పించినట్లు తెలిపారు.

మట్టి వినాయకులను పూజిద్దాం

ఆదిలాబాద్‌టౌన్: మట్టి వినాయకులను పూజించి పర్యావరణాన్ని కాపాడుదామని జిల్లా విద్యాశాఖ సెక్టోరియల్ అధికారి కంటె నర్సయ్య అన్నారు. గురువారం ఆదిలాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల– 2లో కాలుష్య నియంత్రణ మండలి, జాతీయ హరితదళం ఆధ్వర్యంలో విద్యార్థులకు మట్టి గణపతుల ఆవశ్యకతపై అవగాహన కల్పించారు. పీఓపీ ద్వారా తయారు చేసిన ప్రతిమలతో పర్యావరణానికి ముప్పు కలుగుతుందన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు బచ్చన్ సింగ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్యాసింజర్ రైళ్లకే పరిమితం

- తలమడుగు స్టేషన్‌లో ఆగని ఎక్స్‌ప్రెస్ రైళ్లు
- ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు



తలమడుగు రైల్వేస్టేషన్

తలమడుగు: బోథ్ నియోజకవర్గంలో ఏకైక రైల్వే స్టేషన్ తలమడుగు రైల్వే స్టేషన్. అలాంటి రైల్వేస్టేషన్ ప్యాసింజర్ రైళ్లకే పరిమితమైంది. తప్పా.. ఇక్కడ ఎలాంటి ఎక్స్‌ప్రెస్ రైళ్లు ఆపడం లేదు. ఎక్స్‌ప్రెస్ రైళ్లకు హాల్టింగ్ లేకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. 1976లో రైల్వేస్టేషన్ ఏర్పాటు చేశారు. గతంలో తాంసి, తలమడుగు, మండలాల ప్రజల రవాణా సౌకర్యార్థం రైలు ప్రయాణం ఒకటే ఉండేది. ఉండం, తలమడుగు గ్రామాల్లో రైల్వేస్టేషన్లు ఉండేవి. పాలకులు పట్టించుకోకపోవడంతో అప్పటి నుంచి ఇప్పటి వరకు ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదు. ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారింది. తలమడుగు మీదుగా కీన్వట్, నాందేడ్, మహారాష్ట్రకు పలు రైలు నడుస్తున్నాయి. నియోజకవర్గంలో బోథ్, నేరడిగొండ, బజార్‌హత్నూర్, ఇచ్చోడ, గుడిహత్నూర్, తాంసి. సిరికొండ, భీంపూర్, తలమడుగు మండలాలున్నాయి. ఈ రైల్వేస్టేషన్ తాంసి, తలమడుగు మండలాల ప్రజలకు మాత్రమే అందుబాటులో ఉండి ప్రజలు హైదరాబాద్‌తో పాటు మహారాష్ట్ర ప్రాంతాలకు వెళ్తుంటారు. ఈస్టేషన్ మీదుగా దీక్ష భూమి, పాట్నా, నాందేడ్ స్పెషల్, నందిగ్రామ్, కృష్ణ, శాంతక్రంచి, ఎక్స్‌ప్రెస్ రైళ్లు వెళ్తుంటాయి. కేవలం ప్యాసింజర్ రైలును మాత్రమే ఇక్కడ నిలుపుతున్నారు. ఎక్స్‌ప్రెస్ రైళ్లు ఆపాలని గతంలో పలుమార్లు అధికారులకు ప్రజాప్రతినిధులకు విన్నవించినా.. పట్టించుకోవడం లేదు.

కనీస సౌకర్యాలు కరువు..

తలమడుగు రైల్వేస్టేషన్‌లో కనీస సౌకర్యాలు కరువయ్యాయి. తాగునీటి సౌకర్యం, కూర్చోవడానికి బెంచీలు కూడా కరువయ్యాయి. నిత్యం వందల సంఖ్యలో ప్రయాణికులు స్టేషన్ మీదుగా ప్రయాణం సాగిస్తుంటారు. ఎక్స్‌ప్రెస్ రైళ్లు ఆపకపోవడంతో జిల్లా కేంద్రంలోని రైల్వేస్టేషన్‌కు వెళ్లి అక్కడ నుంచి ప్రయాణం చేయాల్సి వస్తోందని వాపోతున్నారు. తిరిగి తలమడుగు రైల్వేస్టేషన్ మీదుగా వెళ్తున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా రైల్వే అధికారులు స్పందించి తలమడుగు స్టేషన్‌లో ఎక్స్‌ప్రెస్ రైళ్లు ఆపాలని ప్రజలు కోరుతున్నారు.

ఎక్స్‌ప్రెస్ రైళ్లు ఆపడం లేదు



తలమడుగు రైల్వేస్టేషన్‌లో ప్యాసింజర్ రైళ్లు మాత్రమే ఆపుతున్నారు. మిగతా రైలు ఆపడం లేదు. దీంతో దూర ప్రాంతాలకు వెళ్లాలంటే ఇక్కడి నుంచి జిల్లా కేంద్రానికి వెళ్లి, ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోంది. దీంతో డబ్బులు, సమయం వృథా అవుతోంది.

– ఎలుగు ఆనంద్, తలమడుగు

సౌకర్యాలు కల్పించాలి



రైల్వేస్టేషన్‌లో ప్రయాణికులు కుర్చోడానికి బెంచీలు లేవు. తాగేందుకు నీటి సౌకర్యం, మరుగుదొడ్లు లేవు. దీంతో ఇక్కడికి వచ్చే ప్రయాణికులు నానా అవస్థలు పడుతున్నారు. ఇకనైనా రైల్వేస్టేషన్‌లో సౌకర్యాలు కల్పించాలి.

– ఉషేందర్, తాంసి

ఓటరుగా నమోదు చేసుకోవాలి


బీఎల్‌వోలతో మాట్లాడుతున్న తహసీల్దార్ లక్ష్మి

తాంసి: 18 ఏళ్లు నిండిన యువత ఓటరుగా నమోదు చేసుకోవాలని తాంసి తహసీల్దార్ లక్ష్మి కోరారు. గురువారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో బీఎల్‌వోలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. యువతకు ఓటు హక్కుపై అవగాహన కల్పించి నూతన ఓటర్లను నమోదు చేయాలని సూచించారు. తహసీల్దార్ మాట్లాడుతూ.. ప్రత్యేక ఓటరు నమోదు కోసం క్యాంపులు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. యువతీ, యువకులను గుర్తించి ఓటరుగా నమోదు చేయించాలన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ విష్ణు, సూపర్‌వైజర్‌లు నరేష్, మహేందర్, జూనియర్ అసిస్టెంట్‌లు బాపురావు, స్వామి, రాఘవేంద్ర, బీఎల్‌వోలు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన

నేరడిగొండ: మండలంలోని కుమారి, కుప్టి, తర్నం, లఖంపూర్ గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను తహసీల్దార్ సంతోష్ రెడ్డి పరిశీలించారు. విద్యుత్ సరఫరా, దివ్యాంగులు లోనికి వెళ్లేందుకు ఏర్పాటు చేసిన సౌకర్యాలను పరిశీలించారు. తహసీల్దార్ వెంట ఆర్ఐ నాగరావు, ఎంసీ శంకర్, జూనియర్ అసిస్టెంట్ పెద్దులు ఉన్నారు.

జైనథ్: మండలంలోని పలు పోలింగ్ కేంద్రాలను ఆర్డీవో స్రవంతి పరిశీలించారు. నిరాల, బాలాపూర్, ఆకుర్ల, లేఖర్‌వాడ, పెండల్‌వాడ, సాంగ్వి, కౌట, దీపాయిగూడ, బహద్దుర్‌పూర్ గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాల వసతులపై ఆరా తీశారు. విద్యుత్ సరఫరాతో పాటు ఇతర సౌకర్యాలను పరిశీలించారు. ఆమె వెంట తహసీల్దార్ శ్యాంసుందర్, ఆర్ఐ నితీన్ ఉన్నారు.

పేద విద్యార్థికి బ్యాంక్ రుణం

- ఎలాంటి షరతులు లేకుండా రూ. 7లక్షలు అందజేత


ప్రొసీడింగ్ అందజేస్తున్న బ్యాంక్ అధికారులు

ఇచ్చోడ: మారుమూల గిరిజన గ్రామానికి చెందిన పేద విద్యార్థి సిడాం ప్రవళికలకు గురువారం ఎస్‌బీఐ బ్యాంకు అధికారులు ఎలాంటి షరతులు లేకుండా రూ. 7 లక్షల రుణం అందజేశారు. బజార్‌హత్నూర్ మండంలోని చింతల సాంగ్వి గ్రామానికి చెందిన ప్రవళిక నీట్ జాతీయస్థాయిలో 450 మార్కులు సాధించి ఖమ్మంలో మెడికల్ కళాశాలలో సీటు సాధించింది. కానీ ఎంబీబీఎస్‌లో చేరేందుకు డబ్బులు లేక పోవడంతో ఇంటి వద్దే ఉంటుంది. విషయం తెలుసుకున్న ఇచ్చోడ ఎస్‌బీఐ సిరిచ్మెల రోడ్డు బ్రాంచ్ మేనేజర్ అంకిత్ జాదవ్, ఫీల్డ్ ఆఫీసర్ ప్రభాకర్‌లు స్పందించి ఎలాంటి షరతులు లేకుండా రూ. 7 లక్షల రుణం మంజూరు చేసి ప్రొసీడింగ్ కాపీని గురువారం అందచేశారు. ఈ సందర్భంగా బ్యాంక్ మేనేజర్ మాట్లాడుతూ.. బ్యాంకు ఉన్నతాధికారులతో మాట్లాడి రూ. 7 లక్షల రుణం అందచేశామని తెలిపారు.

అన్నాభావుసాఠే అడుగు జాడల్లో నడవాలి


నివాళులర్పిస్తున్న జెడ్పీ చైర్మన్ రాథోడ్ జనార్దన్

నార్నూర్: బడుగుబలహీన వర్గాల అభ్యున్నతి కోసం పాటు పడిన అన్నాభావుసాఠే అడుగుజాడల్లో నడవాలని జెడ్పీ చైర్మన్ రాథోడ్ జనార్దన్ అన్నారు. గురువారం మండలంలోని ఖంపూర్‌లో అన్నాభావుసాఠే జయంతిలో పాల్గొన్నారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాలర్పించారు. ఆయన మాట్లాడుతూ.. బడుగుబలహీన వర్గాల వారి కోసం నిరంతరం పోరాడుతూ గొప్ప సంఘ సంస్కర్త, లోక్‌షాహిర్, సాహిత్య సామ్రాట్‌గా అన్నాభావుసాఠే పేరు గాంచారని అన్నారు. ప్రతి పిల్లోడు బడికి వెళ్లి చదువుకున్నప్పుడే సమాజం జాగృతి అవుతుందన్నారు. సర్పంచ్ సలాం ఆనందరావు, లక్కారం మాజీ సర్పంచ్ మర్సుకోల తిరుపతి, మాజీ ఎంపీటీసీ రమేశ్, తుడందెబ్బ నాయకుడు కనక ప్రభాకర్, అన్నాభావుసాఠే అసోసియేషన్ మండలాధ్యక్షుడు కొర్రెళ్ల మహేందర్, దళిత రత్న అవార్డు గ్రహిత నర్సింగ్ మోరే, గ్రామస్తులు పాల్గొన్నారు.

పీజీ సెట్‌లో విద్యార్థుల సత్తా


రజిత


లావణ్య


నవీన

ఇచ్చోడ: మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ డిగ్రీ మహిళా కళాశాల విద్యార్థినులు పీజీ సెట్‌లో సత్తా చాటారు. కె. రజిత ఎంఏ తెలుగులో 66వ ర్యాంకు, జె. నవీన 91, లావణ్య 97వ రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించారు. గురువారం కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థినులను కళాశాల ప్రిన్సిపాల్ ప్రభుజ్యోతి అభినందించారు. కార్యక్రమంలో కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

బీఆర్ఎస్ వెంటే ముఖరా(కె) ప్రజలు


ప్రతిజ్ఞ చేస్తున్న గ్రామస్తులు

ఇచ్చోడ: బీఆర్ఎస్‌తోనే పల్లెలు ప్రగతి సాధించాయని, తమ ఓటు బీఆర్ఎస్‌కే వేస్తామని గురువారం ముఖరా(కె) గ్రామస్తులు ప్రతిజ్ఞ చేశారు. గురువారం సర్పంచ్ గాడ్గే మీనాక్షి, ఎంపీటీసీ గాడ్గే సుభాష్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పల్లెలు అన్నిరంగాల్లో అభివృద్ధి చెందాయన్నారు. పల్లెప్రగతి ద్వారా ప్రతీ గ్రామానికి వైకుంఠధామాలు, పల్లెప్రకతి వనం, డంపింగ్‌యార్డు, ట్రాక్టర్, సేంద్రియ ఎరువుల తయారీ కేంద్రాలు, విద్యుత్ దీపాలు, డ్రైయినేజీల నిర్మాణం జరిగిందన్నారు. అందుకే రానున్న ఎన్నికల్లో వంద శాతం బీఆర్ఎస్‌కే ఓటు వేస్తామని తెలిపారు.

విద్యార్థులు చదువుపై దృష్టి పెట్టాలి

తాంసి: విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండి చదువుపై దృష్టి పెట్టాలని ఎస్సై శివరాం సూచించారు. గురువారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మహిత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో కెరీర్ గైడెన్స్‌పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఎస్సై మాట్లాడుతూ.. విద్యార్థులు పాఠశాలస్థాయి నుంచే లక్ష్యం ఏర్పాటు చేసుకొని ముందుకెళ్లాలన్నారు. చదువులో రాణిస్తూ తల్లితండ్రులకు, ఉపాధ్యాయులు మంచి పేరు తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో ఏఎస్సై సునీత, పాఠశాల హెచ్‌ఎం రాజేశ్వర్ రెడ్డి, మహిత మండల కోఆర్డినేటర్ ఇమ్రాన్ పాల్గొన్నారు.

ట్రైకార్ రుణాలు అందించాలి


బ్యాంకు అధికారులతో వాగ్వాదం చేస్తున్న జెడ్పీటీసీ

గుడిహత్నూర్: పంట రుణాలతో పాటు ట్రైకార్ రుణాలను సైతం అందించాలని జెడ్పీటీసీ పతంగే బ్రహ్మానంద్ డిమాండ్ చేశారు. ఈ మేరకు స్థానిక మహారాష్ట్ర బ్యాంకు వద్ద లబ్ధిదారులతో కలిసి బ్యాంకు సిబ్బందిని నిలదీశారు. ఎలాగైతే పంట రుణాలు అందిస్తున్నారో అలాగే ట్రైకార్ రుణాలు అందించాలన్నారు. రుణాల కోసం దళారుల మాట వింటున్నారని మండిపడ్డారు. రుణమాఫీ నిధులు నిలపడం లేదని వచ్చిన మాఫీని వారి రుణం కింద పరిగణించి మిగితా రుణాలకు లెక్కలు వేసి కొత్త రుణాలు అందిస్తున్నామని బ్యాంక్ అధికారులు తెలిపారు. రుణ గ్రహీతలు వారి వ్యాపారాలకు సంబంధించి నివేదికలు అందిస్తే వారికి సైతం రుణాలు అందించాలని ప్రభుత్వం సూచించిందన్నారు. పంట రుణాల సీజన్ కావడంతో జాప్యం జరుగుతుందన్నారు. రుణాలు మంజూరైన లబ్ధిదారులు నివేదికలు ఇంకా అందించలేదని తెలిపారు. నివేదికలు అందించిన వెంటనే యూనిట్ల ఆధారంగా రుణాలు వారి ఖాతాల్లో డబ్బులు జమ చేస్తామన్నారు.

కార్యకర్తలు సంఘటితం కావాలి


మాట్లాడుతున్న తుషార్ రాథోడ్

ఉట్నూర్‌రూరల్: బీజేపీ గెలుపే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు సంఘటితం కావాలని మహారాష్ట్ర ముత్‌ఖేడ్ ఎమ్మెల్యే తుషార్ రాథోడ్ పిలునిచ్చారు. గురువారం ఉట్నూర్ మండల కేంద్రంలో పర్యటించారు. మాజీ ఎంపీ, బీజేపీ నాయకులు రమేశ్ రాథోడ్‌తో కలిసి స్థానిక ఫంక్షన్ హాల్‌లో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. కేంద్రం నిధులను రాష్ట్ర ప్రభుత్వం దుర్వినియోగం చేస్తుందని ఆరోపించారు. ఉట్నూర్ మండల పదాధికారులు, శక్తి కేంద్రం ఇన్‌చార్జిలు, బూత్ కమిటీ సభ్యులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ పడాల రాజశేఖర్, జిల్లా కార్యదర్శి కొండేరి రమేశ్, మండల అధ్యక్షుడు కొలిపాక రాజశేఖర్, పెంబి జెడ్పీటీసీ జానకిబాయి, కొమ్ము రాంచందర్, దేవిదాస్, నందిరెడ్డి, లింగాగౌడ్, వెంకటేశ్ పాల్గొన్నారు.

జాగ్రత్తలు పాటించాలి

ఇంద్రవెల్లి: వర్షాకాలంలో గ్రామీణ ప్రాంత ప్రజలు జాగ్రత్తలు పాటించాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యుడు కార్తీక్ అన్నారు. గురువారం మండలంలోని మారుతిగూడ, రాముగూడ, పాటగూడ, సమాక, హీరాపూర్ గ్రామాల్లో వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ప్రజలకు వైద్య పరీక్షలు చేసి, మందులు పంపిణీ చేశారు. హెల్త్ సూపర్‌వైజర్ శ్రీనివాస్, ఏఎన్ఎం సుశీల, సేవంత, దివ్య పాల్గొన్నారు.

సమాచారం

నేడు ఎమ్మెల్యే పర్యటన

నేరడిగొండ: మండలంలో బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు శుక్రవారం పర్యటించనున్నట్లు ఎంపీపీ రాథోడ్ సజన్, పార్టీ కన్వీనర్ శివారెడ్డిలు ఒక ప్రకటనలో తెలిపారు. మండల కేంద్రంలో అర్హులైన లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, సీఎంఆర్ఎఫ్ చెక్కులతో పాటు స్పోర్ట్స్ కిట్లను పంపిణీ చేయనున్నట్లు పేర్కొన్నారు.

నేడు కలెక్టరేట్ ఎదుట బీజేపీ ధర్నా

ఆదిలాబాద్: బీఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలపై శుక్రవారం కలెక్టరేట్ ఎదుట బీజేపీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించనున్నట్లు పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి బహుళ భరణం వేదవ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా అధ్యక్షుడు పాయల్ శంకర్, పట్టణ అధ్యక్షుడు లాలా మున్నాలు హాజరవుతారని, ఉదయం 10 గంటలకు కార్యక్రమం ప్రారంభమవుతుందన్నారు. నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.

26, 27న ఓటరు నమోదు

బేల: మండలంలోని 41 పోలింగ్ బూత్‌లలో ఈనెల 26, 27న ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ వేణుగోపాల్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఓటరు జాబితాలో పేర్లు లేని వారితో పాటు 18 ఏళ్లు నిండిన యువతీ, యువకులు ఓటరు నమోదు కోసం దరఖాస్తులు చేసుకోవాలని కోరారు.

26న స్పాట్ కౌన్సెలింగ్

ఉట్నూర్‌రూరల్: మండలంలోని లాల్‌టేకిడి గిరిజన సంక్షేమ గురుకుల బాలుర కళాశాల ఇంటర్ మొదటి సంవత్సరంలో మిగిలిన సీట్లకు లో ఈనెల 26న స్పాట్ కౌన్సెలింగ్ నిర్వహించడం జరుగుతుందని కళాశాల ప్రిన్సిపాల్ రాంమోహన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీసీ, బైపీసీ, సీఈసీ, హెచ్‌ఈసీ, ఒకేషనల్ గ్రూపుల్లో సీట్ల కోసం ఆసక్తి ఉన్న విద్యార్థులు కళాశాలకు వచ్చి దరఖాస్తు చేసుకోవాలన్నారు.

సంక్షిప్తం..

పరామర్శ

బోథ్: మండలంలోని సొనాల గ్రామానికి చెందిన గాండ్ల నర్సయ్య ఇటీవల మృతి చెందడంతో కాంగ్రెస్ బోథ్ నియోజకవర్గ నాయకులు ఆడె గజేందర్ గురువారం పరామర్శించారు. ఆయన వెంట గుడాల శేఖర్, విజయభాస్కర్ రెడ్డి, సంతోష్ రెడ్డి, రాజేశ్వర్, తులసీరామ్, బిన్ని, అనీష్ ఉన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

తలమడుగు: మండలంలోని రుయ్యాడి గ్రామానికి చెందిన కుమ్మరి కల్యాణికి సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన రూ. 2,15,000ల చెక్కును గురువారం బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బోథ్ అధికార ప్రతినిధి మొట్టే కిరణ్ కుమార్, మండల కన్వీనర్ వెంకటేశ్, జీవన్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, చంటి, మగ్గిడి ప్రకాశ్ పాల్గొన్నారు.

రుణాలు సద్వినియోగం చేసుకోవాలి

బోథ్: మహిళలు ఐకేపీ ద్వారా తీసుకున్న రుణాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదగాలని మండల ప్రత్యేకాధికారి గంగన్న అన్నారు. గురువారం మండల కేంద్రంలోని మహిళా సంఘం భవనంలో సమావేశం నిర్వహించారు. తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లిస్తే తిరిగి రుణాలు అందిస్తామన్నారు. ఏపీఎం మాధవ, మండల సమాఖ్య అధ్యక్షురాలు ప్రమీల, సీసీలు, వీవోఏలు పాల్గొన్నారు.

నోటు పుస్తకాల పంపిణీ

బోథ్: మాసం లక్ష్మి వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని పలు ప్రభుత్వ పాఠశాలలో సీఐ భీమేష్, టీజీబీ మేనేజర్ ప్రహ్లాద్‌లు నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు స్రవంతి, కుర్మె మహేందర్, నల్ల గంగయ్య, అపర్ణ రవి, జక్కులవార్ వెంకటేశ్, అబూద్, లింగంపల్లి రాజేష్, రవి, రాహుల్, సన్ని, నరేశ్, మల్లికార్జున్, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి

గుడిహత్నూర్: బాలికలు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని మండల వైద్యాధికారి శ్యాంసుందర్ అన్నారు. మండలంలోని ఉమ్రి (బి) బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాల విద్యార్థులకు వైద్య పరీక్షలు చేశారు. రక్తహీనతతో బారిన పడకుండా ప్రభుత్వం అందజేస్తున్న ఆహారాన్ని తీసుకోవాలన్నారు. సిబ్బంది శ్రీనివాస్, శత్రుఘన్, ఏఎన్ఎం సు జాత ఉన్నారు.

వ్యాసరచన పోటీలు

ఆదిలాబాద్: స్వామి వివేకానంద రామకృష్ణ మిషన్ స్థాపించి 125 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా శ్రీరామకృష్ణ సేవా సమితి ఆదిలాబాద్ ఆధ్వర్యంలో పాఠశాలల్లో వివేకానంద కాల్ టూ ది నేషన్ అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా గురువారం జిల్లా కేంద్రంలోని పలు ప్రైవేట్ పాఠశాలల్లో 800 మంది విద్యార్థులు పరీక్ష రాశారు. సమితి ప్రధాన కార్యదర్శి కోరెడ్డి లెనిన్, లంక హనుమాన్ పాల్గొన్నారు.

పాఠశాలల్లో చంద్రయాన్–3 సంబురాలు


తాంసి: జాతీయ జెండాతో విద్యార్థులు


నేరడిగొండ: కేజీబీవీలో..

తాంసి: చంద్రయాన్– 3 విజయవంతం కావడంతో తాంసి మండలంలోని పలు పాఠశాలల్లో గురువారం విద్యార్థులు సంబురాలు జరుపుకున్నారు. కప్పర్ల ఉన్నత, ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థులకు చంద్రయాన్– 3 ప్రయోగం గురించి వివరించారు. పాఠశాల ఆవరణలో విద్యార్థులు జాతీయ జెండా ప్రదర్శించారు. కార్యక్రమంలో హెచ్‌ఎంలు కిష్టన్న, రాజన్న, ఉపాధ్యాయులు జయవర్ధన్ రెడ్డి, సంతోష్, విలాస్‌గౌడ్ పాల్గొన్నారు.

ఇచ్చోడ: మండల కేంద్రంలోని జెడ్పీపాఠశాలలో గురువారం విద్యార్థులు చంద్రయాన్ సంబురాలు జరుపుకున్నారు. జాతీయ పథకాలతో జై భారత్ అంటూ నినాదాలు చేశారు. ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయుడు రమణరెడ్డి మాట్లాడుతూ.. చంద్రయాన్–3 విజయవంతం కావడం దేశానికి గర్వకారణమన్నారు.

తలమడుగు: మండలంలోని ఖోడద్ ఉన్నత పాఠశాలలో ఫిజికల్ సైన్స్ టీచర్ సురేఖ విద్యార్థులకు చంద్రయాన్– 3 ప్రయోగం గురించి గురువారం అవగాహన కల్పించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కృష్ణకుమారి మాట్లాడుతూ.. ఇస్రో శాస్త్రవేత్తల కృషి అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు విజయలక్ష్మి, వెంకన్న, లక్ష్మి, సుకుమార్, వాసుదేవ్, సురేఖ, కిరణ్ కుమార్ పాల్గొన్నారు.

నేరడిగొండ: మండలంలోని నేరడిగొండ ఎంపీపీఎస్ పాఠశాలతో పాటు కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాల్లో విద్యార్థులు సంబురాలు జరుపుకున్నారు. బోర్డులపై చంద్రయాన్ చిత్రాన్ని గీసి, జాతీయ జెండాలతో దేశభక్తిని చాటారు. ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి, ఉపాధ్యాయులు శివలీల, విద్యార్థులు పాల్గొన్నారు.

ఇస్రో శాస్త్ర వేత్తలకు అభినందనలు

ఉట్నూర్‌రూరల్: చంద్రయాన్–3 విజయవంతం అవడంతో ఇస్రో శాస్త్రవేత్తలకు ఉట్నూర్ ఎంపీపీ అభినందనలు తెలిపారు. గురువారం ఇస్రో బృందంలో మండలంలోని లక్కారం గ్రామానికి చెందిన ఉపాధ్యాయుడు మగ్దూం కుమారుడు ముజమ్మిల్ పాల్గొనడం ఎంతో గర్వించదగ్గ విషయమన్నారు. మగ్దూంను ఎంపీడీవో కార్యాలయంలో సన్మానించి మిఠాయిలు తినిపించారు.

'మళ్లీ బీఆర్ఎస్‌దే అధికారం'


చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే బాపురావు

తాంసి: రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీయే అధికారంలోకి వస్తుందని బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు అన్నారు. గురువారం భీంపూర్ మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో 20 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేశారు. భీంపూర్ నుంచి కరంజి(టి) వరకు రోడ్డు నిర్మాణం త్వరలోనే చేపడుతామన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సుధాకర్, తహసీల్దార్ నారాయణ, బీఆర్ఎస్ నియోజకవర్గ అధికార ప్రతినిధి కిరణ్, లింబాజీ, గంగయ్య, కృష్ణ, రాజన్న, బదర్, సంతోష్, నాగయ్య పాల్గొన్నారు. ట